తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
11 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 66
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# వయనాడ్ బాధితులకు అండ



## క్షతగాత్రులకు మోడీ పరామర్శ
## ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం
## సిఎం పినరయ్‌తో కలసి సమీక్ష
## అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ

తరంగలు-తిరువనంతపురం,

కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన

-మిగతా 2 లో



# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

## మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం
## విధివిధానాలపై కసరత్తు

తరంగలు- హైదరాబాద్,

ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి

-మిగతా 2 లో



# కేటీఆర్ జైలు కెళ్లడం ఖాయం

- ఆ పని రేవంత్ చూసుకుంటారు
- బిఆర్ఎస్,బిజెపి విలీనం అంతా ట్రాష్
- బిఆర్ఎస్ ఔట్‌డేటెడ్ పార్టీ అన్న బండి

తరంగలు- హైదరాబాద్,

మాజీ మంత్రి కేటీఆర్ కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి

-మిగతా 2 లో



# మహిళలకు ఆర్టీసీ శుభవార్త

## కార్గో సర్వీసుల్లో రాఖీల డోర్ డెలివరీ

హైదరాబాద్,

ఈ నెల 19వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు అధికారులు

-మిగతా 2 లో

# హైదరాబాద్‌లో జోయిటిస్

- గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్
- పలు అంశాలపై అధికారులతో చర్చ
- సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం




తరంగలు- హైదరాబాద్,

అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన

-మిగతా 2 లో

# బంగ్లాలో మరోమారు అల్లర్లు



## సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు
## తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన

ఢాకా, బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు

-మిగతా 2 లో

# తులం బంగారం కాదు.. ఉన్న లక్ష కూడా లేదు

- కుక్క కాటు బాధితులను ఆదుకోవాలి
- హైకోర్టు హెచ్చరించినా చలనం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

తరంగలు- సిద్దిపేట,

కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేత, కోతల ప్రభుత్వమని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పింఛన్ పెంపు, రైతుబంధు, తులం బంగారం.. మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పింఛన్

-మిగతా 2 లో



# ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

## నాలుగు రాష్ట్రాల సిఎంలు ఇప్పటికే ముందుకు వచ్చారు
## రిజర్వేషన్ల అమలుకు ప్రధాని మోడీ నిర్దుష్ట హామీ
## రిజర్వేషన్లు అన్ని కుటుంబాలకు అందుబాటులోకి రావాలి
## ఢిల్లీలో మీడియాతో మందకృష్ణ మాదిగ

న్యూఢిల్లీ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో

-మిగతా 2 లో



## మహిళలకు ఆర్టీసీ శుభవార్త

(మొదటి తరువాయి)

కసరత్తు చేస్తున్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు పంపేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం కల్పించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు రాఖీలను పంపించుకోవచ్చని పేర్కొన్నారు. ఒదుకోసం అన్ని బస్టాండ్లలోని కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్గో సెంటర్లలో బుక్ చేసిన 24 గంటల్లోనే రాఖీలను డెలివరీ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్గో అధికారులు కౌంటర్లు తెరవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాఖీల రవాణా ధర ఇంకా ఖరారు కాకపోవడంతో ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచి ఉన్నారు. రాఖీల రవాణకు సంబంధించిన ధరల విషయంలో సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## బంగ్లాలో మరోమారు అల్లర్లు

(మొదటి తరువాయి)

దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది

## కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం

(మొదటి తరువాయి)

హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..? అంటూ ప్రశ్నించారు. కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. బిఆర్ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమీలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరికాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది వాళ్ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. అసదుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చా లా చోట్ల కబ్జా చేశారని విమర్శించారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అన్ని విషయాలు బయటికి వస్తాయని విరించారు.

## ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

(మొదటి తరువాయి)

మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం జరిగిన టీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. విదేశీ పర్యటన నుంచి రాగానే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి ధన్యవాదాలు చెబుతామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాగా మందకృష్ణ మాదిగ శుక్రవారం రాత్రి ఢిల్లీలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిని కలిసారు. . దాదాపు 30 నిమిషాలపాటు ప్రధానితో భేటీ అయిన మందకృష్ణ ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# వయనాడ్ బాధితులకు అండ

(మొదటి తరువాయి)

వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి



చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

(మొదటి తరువాయి)

ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు.తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు.

# హైదరాబాద్‌లో జోయిటిస్

(మొదటి తరువాయి)

జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిఠ ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.3

# తులం బంగారం కాదు.. ఉన్న లక్ష కూడా లేదు

(మొదటి తరువాయి)

పెంపు దేవుడెరుగు, 2 నెలల నుంచి ఉన్న పింఛనే రావట్లేదని ఆరోపించారు. "తులం బంగారం దేవుడెరుగు. కేసీఆర్ ఇచ్చిన రూ.లక్ష కూడా ఎగ్గొట్టారు. అబద్ధాలు, మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గ్రామాల్లో చెత్త పేరుకుపోతోంది. ట్రాక్టర్ డీజిల్‌కు కూడా డబ్బుల్లేవు. మధ్యాహ్న భోజనం కార్మికులకు 8 నెలలుగా జీతాలు లేవు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో పని చేసే కార్మికులకు జీతాల్లేవు. గ్రామాల్లో కుక్కలు, వసతి గృహాల్లో ఎలుకలు దాడి చేస్తున్నాయి" అని హరీశ్‌రావు అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీధి కుక్కల దాడులపై పలుమార్లు హైకోర్టు హెచ్చరించినా కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడట్లేదని మండిపడ్డారు. నిన్న ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, హైదరాబాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి కుక్కల దాడిలో గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. వంటి హృదయవిధారక ఘటనలు జరగటాన్ని చూసి కూడా ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.బతికున్న మనుషులను సైతం కుక్కలు చంపి పీక్కుతిన్న సంఘటనలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మరోవైపు చిన్నారులపై కుక్కల దాడులు నిత్యకృత్యం అవుతున్నాయి. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడం అనేది ఒక సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తుండటం దుర్మార్గం. కుక్క కాటు కేసులు నమోదైన మొదట్లోనే తగిన చర్యలు తీసుకొని ఉంటే గడిచిన ఎనిమిది నెలల కాలంలో 343 కుక్కకాటు సంఘటనలు జరిగి ఉండేవి కావు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారు కాదు. రాష్ట్రంలో 3,79,156 వీధి కుక్కలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపింది. కానీ వీటి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉంటుంది అని ప్రజలు భావిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ పడకేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైంది. మున్సిపల్ టౌన్లలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయింది. అంతే కాక సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదు. దీనివల్ల వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వదలడం లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే కుక్కకాటు దాడులు అరికట్టే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు జరిగిన కుక్కకాటు ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి, యాంటీ రేబీస్ మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాలి. దీంతోపాటు వీధి కుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి.

# నా భర్తను నాకు అప్పగించండి

**-పెళ్లయిన 6 నెలలకి ఎడబాటు అదనపు కట్నం కోసం ఫోన్లో బెదిరింపులు**
**-పోలీసులు కౌన్సిలింగ్ పేరుతో కాలయాపన**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6 నెలలకి పరారీలో ఉంటూ అదనపుకట్నం కోసం ఫోన్లో వేధిస్తున్న నా భర్తను నాకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెల్లబుచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడుతూ... మాది కరీంనగర్ జిల్లా, మానుకొండూరు మండలం, అన్నారం గ్రామానికి చెందిన పూదరి నాగేశ్వరరావు కూతురును. నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జడలచింత గ్రామానికి చెందిన కళ్లెం నరసింహారావు కుమారుడు కళ్లెం సునీల్ తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. పెళ్లయిన నెల రోజుల నుండి అదనపుకట్నం కోసం వేధింపులు మొదలుపెట్టి ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని 6 నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించింది. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. మా వివాహం ఖమ్మంలోని ఐఏంఏ హాల్లో జరిగిందని, నా భర్త కూడా ఖమ్మంలోనే ఉంటున్నాడని ఆరోపించింది. జిల్లా అధికారులు స్పందించి నా భర్తను నాకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకుంది. ఈ విలేకరుల సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

## కొరటీకల్ జడ్పీహెచ్ఛ్ కి ఎంపిలిఫైర్ బహుకరించిన భువనేశ్వరి గ్రూప్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటీకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 15,000/-ల రూపాయల విలువ గల ఎంపిలిఫైర్ ను భువనేశ్వరి గ్రూప్ అధినేత శ్రీ రెడ్డి ఆనంద నర్సింహ్మా స్వామి ప్రధానోపాధ్యాయులు డి వెంకన్నకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఫౌండర్ కూరల శ్రీనివాస్ ,పదవ తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థి జైపాల్ రెడ్డి ,స్వామి , వరప్రసాద్ , జగత్ సింగ్ , పేరెంట్స్ మహేష్ , నర్సింహా లు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ పునర్నిర్మాణ ప్రదాత సంజీవ రెడ్డికి కృతజ్ఞతలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ (అంగడి) వాటర్ ప్లాంట్ మెమ్బ్రీన్ పరికరం పాడైపోవడం వలన కొద్ది రోజులుగా నీటి సరఫరా బంద్ కావడంతో సమస్యను స్పెషల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లగా వారు నిధులు లేవు అని తెలపడంతో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు (జిల్లా కాంగ్రెస్ నాయకులు) యెల్లంల సంజీవ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి 50,000 రు.ల విలువైన మెమ్బ్రీన్ పరికరం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఆత్మకూర్ పట్టణ ప్రజల తరుపున ముఖ్యంగా ఇందిరానగర్ ప్రజల తరుపున వారికి ప్రత్యేక కృత్షతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,వేముల నరసింగరావు , నాగం మల్లారెడ్డి,వేముల నరసింహ,వాటర్ మెన్ నోముల క్రిష్ణమూర్తి, విద్యాసాగర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్స్ పై దాడులు-మూర్ఖుల పని

**-పూర్ణకంటి యేసుదాసు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** శనివారం రాజీవ్ నగర్ క్రీస్తు సంఘ ప్రార్థనా మందిరములో జిల్లా అధ్యక్షులు సంగసాని శ్రీనివాస్ అధ్యక్షతన ఎన్ సి సి రాష్ట్ర నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణకంటి యేసుదాసు మాట్లాడుతూ, క్రిస్టియన్స్ మీద దాడులు మూరు?ల పని, అందరి కోసం ప్రార్థన చేస్తున్న పాస్టర్స్ మీద, క్రిస్టియన్స్ మీద దాడులు చేయటాన్ని తీవ్రంగా ఖాడిస్తున్నానాన్నారు. ప్రభుత్వాలు అటువంటి పనికిమాలిన వాళ్ళమీద తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు అలవాల కరుణాకర్ మాట్లాడుతూ, ఈ నెల 27 వ తేదీ మంగళవారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్యావర్గ సమావేశం ఉంటుందని అందరూ హాజరు కావాలాన్నారు. రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు పింగిలి సామేలు మాట్లాడుతూ రేపు అనగా ఆదివారం మన ఎమ్మెల్యే డాక్టర్ రాగామయి దయానంద్ పుట్టినరోజు, దయచేసి పాస్టర్లు, సంఘ సభ్యులు తల్పకుండ ప్రార్థనలు చేయగలరనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ జీఎస్. దేవసహాయం, రాష్ట్ర కన్వీనర్ ఎన్. బాలస్వామి, రాష్ట్ర కార్యదర్శి గుర్రాల సత్యానందం, నియోజకవర్గం అధ్యక్షులు జాన్ మార్క్, మండల అధ్యక్షులు రవి కిరణ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో భువనగిరి తాజా మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వయంభు గణపతి గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రేడ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేసి అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 100 మంది రక్తదానం చేయడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్ , మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు , మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్, కౌన్సిలర్ లు,పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## ఎస్ఐ కృష్ణయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు (ఎం)సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ కృష్ణయ్యని శనివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు మందుల పరశురాములు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మహేందర్ మాదిగ, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు భూష సాయిబాబా మాదిగ ఉన్నారు.

## నిరుపేద ఆడపడచు పెళ్లికి ఆసరగా నిలిచిన బాల్ద శ్రీశైలం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్ల పెళ్లికి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బాల శ్రీశైలం ఆసరాగా నిలిచాడు. మండల కేంద్రానికి చెందిన బెల్లంకొండ లక్ష్మి కీర్తిశేషులు ముత్యాలుల ఏకైక పుత్రిక రమ్యశ్రీ వివాహం ఆదివారం జరగనుంది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆసరాగా నిలవాలని సంకల్పించిన శ్రీశైలం తన తోచిన విధంగా సాయం చెసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇంటి వద్ద రమ్యశ్రీ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బాల్ద శ్రీశైలం మాట్లాడుతూ రాజకీయాలు, కులమతాలకు అతీతంగా నిరుపేదలకు తన తోచిన సాయం చేస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు భూమండల శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు బాల సిద్ధులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, మైనారిటీ నాయకుడు ఎండి లతీఫ్, కాంగ్రెస్ నాయకులు భూమండ్ల ఇస్తారి, పంతంగి ఉదయ్, వట్టిపల్లి మధు, గవ్వల సిద్ధులు, మేస్త్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండ్రు శోభారాణి





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు ఎమ్మెల్యే సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభరాణి శనివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతి చెందిన యువకుని కుటుంబానికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన యాట వేణు (35) అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో నేతాజీ యువజన మండలి సభ్యుల సహకారంతో సమకూర్చిన 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని తల్లి జయమ్మకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్,సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ,దామోదర్ రెడ్డి,తవిటి రాజు,ఎలగందుల మహేష్,చిత్తర్ల అనిల్,యాస మహేందర్ రెడ్డి, గుండెగాని కిరణ్,యాస సుభాష్ రెడ్డి, కూరెళ్ల వినయ్, నాతి మల్లికార్జున్,గడ్డం సతీష్ గౌడ్ ,అఖిల్, శివాజీ, వినయ్, భరత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ఎన్ని నిధులైన వెచ్చిస్తాం

**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



**తరంగాలు కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజులరామారం డివిజన్ కైలాష్ హిల్స్ లో 29.60 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శనివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి లోని అన్ని డివిజన్లతో పాటు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఎంతో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ఎన్ని నిధులైన వెచ్చిస్తానని తెలియజేశారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

### -తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినటువంటి సూరబోయిన కిష్టయ్య గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తాజా మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని శనివారం మృతుని కుటుంబ సభ్యులకు వారి ఇంటికి వెళ్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాజె యాదగిరి,దత్తాయపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం,యువజన కాంగ్రెస్ గ్రామ శాక అధ్యక్షుడు ధ్యానబోయిన నవీన్, గ్రామ శాక బూత్ అధ్యక్షుడు గాజే మల్లేశం,నాయకులు,గ్రామస్థులు,ధ్యాన బోయిన వెంకటేష్,ధ్యాన బోయిన రమేష్,ధ్యానబోయిన యాకూబ్,ధ్యాన బోయిన నర్సింలు, ధ్యాన బోయిన మల్లేశం, ధ్యాన బోయిన ప్రవీణ్,ఆరే బిక్షపతి, ఎండీ ఆజి,సూరబోయిన మల్లయ్య,సూరబోయిన యాదగిరి, పిట్టల జయరాములు, పిట్టల ఉప్పలయ్య,గాజె యాదగిరి, గువ్వ ఆంజ నేయులు మరియు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# వయనాడ్ వరద బాధితులకు విరాళాలు సేకరణ




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** కేరళ వయనాడ్ వరదల వలన నష్ట పోయిన బాధితులకు ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు పట్టణంలోని సాగర్ రోడ్ లోని ప్రధాన వీధులలో వ్యాపార వాణిజ్య దుకాణాలను తిరుగుతూ విరాళాలు సేకరించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ అకాల వరదల వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది నిర్వాసితులయ్యారని వ్యక్తం చేశారు వరదల వల్ల నష్టపోయిన బాధితులకు మానవత దృక్పథంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా పరిగణించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణ సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ఆయూబ్, నాయకులు కోటిరెడ్డి, గోవర్ధనా, ఊర్మిల, కోడి రెక్క మల్లయ్య, దేశిరం నాయక్, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, కరీం, బాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల సత్యాగ్రహ దీక్షకు ఎంపీ రవిచంద్ర సంపూర్ణ మద్దతు





**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్ :** కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్స్ కల్పించాలంటూ బీసీ కులాలు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద శనివారం చేపట్టిన ఈ దీక్షకు రాజ్యసభ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల సాధనకు సత్యాగ్రహ దీక్ష చేస్తున్న యువ కిశోరాలకు అభినందనలు తెలిపారు. చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల న్యాయమైన వాటా,కులగణన కోసం మీరు చేస్తున్న ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. జనాభాలో సగ భాగానికి కంటే ఎక్కువ ఉన్న మన బీసీలకు రాజకీయాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బీసీ అయి ఉండి కూడా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు సముచిత గౌరవం లేదని,మున్నూరుకాపు, ముదిరాజ్,యాదవ,విశ్వ బ్రాహ్మణులు, రజకులు మంత్రివర్గంలో ఒక్కరూ కూడా లేరన్నారు. కులగణన వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పనకు మనమందరం మరింత సంఘటితమై పోరాడి న్యాయమైన హక్కుల్ని సాధించుకుందామని పిలుపునిచ్చారు.

# పద్మశాలీల అభివృద్ధి కొరకు పని చేస్తాను



**తరంగాలు /సంగెం** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు ఆగస్టు 18 జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థిగా వల్లపాటి రాజకుమార్ కి మద్దతు తెలుపుతూ వరంగల్ జిల్లా సంగెం మండలం లోని పద్మశాలి కులస్తులను కలుసుకోవటం జరిగినది. మండల కేంద్రంలోని పద్మశాలి భవనం లో సంగెం మండలం అధ్యక్షులు కందగట్ల నరహరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వల్లపాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ నన్ను రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో మగ్గం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి అన్నారు. నేను పద్మశాలీల అభివృద్ధి, యూనిటీ కొరకు పని చేస్తానని అన్నారు, క్రీస్తుశేషులు రామ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ను రాష్ట్రప్రభుత్వ ఆమోదం పొంది రాష్ట్రంలోనే పద్మశాలి కులసంఘం రాష్ట్ర ఎన్నికలు ప్రజాసామ్యంగా సుమారు 50000 మంది పద్మశాలి ఓటర్లు గా నమోదుచేసినారు. రామ శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిస్తానని అన్నారు. సంగెం మండలంలో 630 మంది పద్మశాలి ఓటర్లు ఉన్నారు మీరు అందరూ సీరియల్ నంబర్ 2 మగ్గం గుర్తుకు ఓటు వేసి గివిపించాలి అని అన్నారు. రాష్ట్రం లోని హైదరాబాద్ మరియు జిల్లా కేంద్రాలలో పద్మశాలి భవనాలను నిర్మాణానికి కృషిశేస్తానని అన్నారు. ఈ నెల 18 ఆగస్టు 2024 రోజున రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు 101 పోలింగు కేంద్రాలలో జరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నే శరత్ బాబు వరంగల్ పద్మశాలి అధ్యక్షులు, వేముల బలరాజ్ జనగాం అధ్యక్షులు,చంద మల్లయ్య హనంకొండ అధ్యక్షులు,మచ్చ సుధాకర్ రావు రంగారెడ్డి అధ్యక్షులు,అప్పం శ్రీనివాస్ సూర్యాపేట అధ్యక్షులు. వేముల వెంకన్న మహబూబాద్ అద్యక్షులు,కేడిక్యాల సమ్మయ్య భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు, అడిచర్ల శ్రీనివాస్ కరీంనగర్ అధ్యక్షులు, గూడ వెంకట స్వామి షాద్నగర్ అధ్యక్షులు, సంగెం మండలం బిట్ల సత్యనారాయణ, ఇప్పకాయల మనోహర్, అనుమాండ్ల రమేష్, చిందం వేరస్వామి, బూర ప్రకాష్, కొంతం వేణు, కందకట్ల వెంకన్న ,సంపత్, బిట్లరామకృష్ణ, లక్ష్మణ్,లక్ష్మి నర్సయ్య మరియుపద్మశాలి కులస్తులు పోల్గొన్నారు,

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మొక్కు చెల్లించుకున్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామీ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి . ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు .ఆలయ పండితులు, అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం దేవాలయం వెలుపల ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి దర్శనం బాగా జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఆర్బీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఐలి గిరిధర్ ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** హైదరాబాద్ బొడుప్పల్ లోని ఆర్బీఎం హాస్పిటల్ శుక్రవారం రోజు సాయంత్రం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కరెంట్ స్థంభం నుంచి కింద పడి ఐసీయూలో చికిత్స పొందుతున్న ఐలి గిరిధర్ ఇక్కుర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు. శనివారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మరియు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి చికిత్స పొందుతున్న గిరిధర్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలిని డాక్టర్స్ కి చెప్పి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇక్కుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# కుసుమంచి సీఐ గా బాధ్యతలు స్వీకరించిన టి సంజీవ్ కుమార్



**తరంగాలు/ పాలేరు ఆర్సి:-** కుసుమంచి మండల నూతన సీఐ టి సంజీవ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు టి సంజీవ్ కుమార్ నూతన సీఐ కు తిరుమల పాలెం మండలం కుసుమంచి మండలం నేలకొండపల్లి మండలంకు చెందిన ఎస్ఐలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# జూలై 13 న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి



**తరంగాలు న్యూస్ తొర్రూర్...** ఎంఈఎఫ్ తొరూర్ డివిజన్ స్థాయి అత్యవసర సమావేశాన్ని స్థానిక హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ, రాష్ట్ర బాధ్యులు మహంకాళి బుచ్చయ్య మాదిగ, కుంట కొమ్ము బిక్షపతి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను సుప్రీంకోర్టు అనుకూలంగా ఇచ్చినటువంటి సందర్భంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల జూలై 13న విజయోత్సవ మహాసభ ర్యాలీ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మాదిగ జాతి యావత్తు మరియు మాదిగ ఉద్యోగ ఉపాధ్యాయ సోదరులందరూ కూడా తప్పకుండా హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. గత 30 సంవత్సరాలుగా ఎన్నో రకాల కష్టనష్టాలకు ఓర్చి సమాజ సహకారంతో ఈరోజు మనం మన ప్రతిఫలాలను అనుభవించే దశకు చేరుకున్నాం. ఈ ఫలితాలను అనుభవించాలంటే వాటిని ఆర్డినెన్స్ ద్వారా గాని చట్టపరంగా గాని చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది. నేడు తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలను కదిలించడం కోసం మన ఉద్యమ ఫలితాలను వాళ్లకు కనబరిచే విధంగా ఈ యొక్క విజయోత్సవ మహాసభ ర్యాలీ ఉండాలి. దీని కనుగుణంగానే ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు యువకులు యావత్ జాతి మొత్తం గా చలో హైదరాబాద్లో పాల్గొనే విధంగా మనందరం సమాయత్తమై ఈ 13 తారీకున జరిగే ఉత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుతా ఉన్నాం. ఈ కార్యక్రమంలో మనం ఏమాత్రం అశ్రద్ధ చేసిన వెనుకబాటు చేసిన మన వ్యతిరేకులు ఆసరా చేసుకుని ప్రభుత్వాల మీద ఒత్తిడి చేసి వర్గీకరణను మరోసారి నిలుపుదల చేయడం కోసం ప్రయత్నం చేస్తున్న ఈ క్రమంలో ఏమాత్రం కూడా అశ్రద్ధ చేయవద్దని మాదిగ జాతిని కోరుతూ తప్పకుండా ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరు కావాల్సిందిగా మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల రంజిత్ మాదిగ, ఎం.ఈ ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నకిరేకంటి వెంకన్న మాదిగ, మండల బాధ్యులు ధర్మారపు యాకూబ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper

# లక్ష్మీపురం బిసి గురుకులంలో ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రాణాపాయస్థితిలో విద్యార్థి

-బిసి గురుకులాలను పట్టించుకోని ఆర్సీఓ అంజలి
-ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ కారణంగా ముక్కు ఎముకలు విరిగి ఆసుపత్రిలో చేరిన విద్యార్థి
-ఈనపల్లి పవన్ సాయి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్





**పినపాక /తరంగాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, లక్ష్మీపురంలోని బిసి బాలుర గురుకులంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా, దండుగుల సాయికిరణ్, ఖమ్మం జిల్లా చింతకాని మండలానికి చెందిన విద్యార్థి రెండు ముక్కు ఎముకలు విరిగి ఆసుపత్రిలో చేరాడు. ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ కారణంగా ఓ విద్యార్థి సాయికిరణ్ ను కొట్టి ముక్కు ఎముకలు విరగగొట్టాడు. ఎముకలు విరిగిన సాయికిరణ్ ఖమ్మం పట్టణ కేంద్రంలోని ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఆపరేషన్ కు కనీసం లక్ష రూపాయలు అవసరం ఉండగా తమ కుటుంబం డబ్బులేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంది. ఆపరేషన్ కు డబ్బులు లేని పరిస్థితుల్లో వడ్డీలకు తీసుకువచ్చి ఆపరేషన్ చేయించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇంత జరిగినా కనీసం ఆర్ సిఓ, డిసిఓ పట్టించుకోకపోవడంతో కుటుంబం ఏఐఎస్ఎఫ్ సంఘాన్ని ఆశ్రయించింది. బీసీగురుకులాల్లో ఆర్ సిఓ, డీసీఓ ప్రిన్సిపాల్ ల నిర్లక్ష్యం తార స్థాయికి చేరింది. బీసీ గురుకులల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం లేదు, రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు. మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. అద్దె బిల్డింగ్ లలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయి . వీటన్నింటినీ ఆర్ సిఓ కనీస పర్యవేక్షణ చేయడం లేదు, గతంలోనూ ఓ విద్యార్థిని తన తప్పేమీ లేకపోయినా గురుకులం నుండి టీసి ఇచ్చి పంపిన సందర్భాలు ఉన్నాయి. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కనీసం పట్టించుకోవడం లేదు. ఆర్ సిఓ ఇంటర్మీడియట్ అడ్మిషన్లలో తనకు నచ్చిన వారికి మాత్రమే అడ్మిషన్లు ఇస్తుంది. పేద పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వడం లేదు, విద్యార్థులు సప్లిమెంటరీ పాస్ అనే పేరుతో అడ్మిషన్ తిరస్కరిస్తున్నారు. బిసి గురుకులాల్లో కేవలం కుటుంబం సంవత్సర ఆదాయం ఆధారంగానే అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉండగా, మెరిట్ పేరుతో పేద విద్యార్థులకు అడ్మిషన్లు తిరస్కరిస్తున్నారు. బీసీ గురుకులాల్లో ఇటువంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. పాఠశాల విద్యార్థులకు అడ్మిషన్లు కేటాయించే విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పలుమార్లు తమ దృష్టికి తీసుకువెళ్లినా పేద విద్యార్థులకు కనీసం అడ్మిషన్లు కేటాయించడం లేదు. పలుకుబడి ఉన్న నాయకులుకు రెకమండేషన్లు చేస్తే అడ్మిషన్లు దొరికే పరిస్థితి ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులల్లో తీవ్రమైన సమస్యలున్నప్పటికీ రీజినల్ కోఆర్డినేటర్ అంజలి ఏనాడు కనీసం పట్టించుకున్నది లేదు. కనీసం ఓ విద్యాసంస్థను సందర్శించిన సందర్భం లేదు. హాస్టల్లో విద్యార్థులు కొట్టుకుంటే కింద పడ్డ అని చెప్పేసి లెటర్ రాయాలంటూ, హౌస్ మాస్టర్ మరో టీచర్ వేధించడం ఏంటి? తక్షణమే విద్యార్థి కుటుంబానికి తగు న్యాయం చేయాలి. విద్యార్థి ఆసుపత్రికి అయ్యే ఖర్చు బీసీ గురుకులాల కమిషనరేట్ భరించాలి. తక్షణమే బీసీ గురుకుల కమిషనర్, జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని కుటుంబానికి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పంపిణి.




**పినపాక /తరంగాలు**

మల్లారం, ఉప్పాక గ్రామాలలో ఐటీసీ ఎంఎస్కే వారి ఆర్థిక సహాయం తో మైరాడ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ చేసారు. మానవ మనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని , నాటి వాటిని కాపాడాలని ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత గా తీసుకోవాలని చెప్పారు.ప్రధాన పంట ఆదాయం తో పాటు అదనం గా ఆదాయం సంపాదించుకోవడనకి నూతన వ్యవసాయ మిస్సెన్ సునేరేకల్ (బంగారు భవిష్యత్ )పద్ధతి ని మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రారంబి0చినారు. ఈ పంపిణి లో కార్యక్రమం లో మైరాడ సంస్థ అధికారి బి. అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించచారు.ఈ కార్యక్రమం లో నాగేశ్వరావు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మణుగూరు రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు పునరుద్ధరించండి

-ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు



**పినపాక /తరంగాలు**

కూనవరం రైల్వే గేట్ నుండి మణుగూరు రైల్వే స్టేషన్ వరకు వీధిలైట్లు పునరుద్ధరించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు శనివారం నాడు మణుగూరు ఏరియా ఇంజనీర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్. శ్రీనివాస్ (ఏ జి యం ఇ అండ్ యమ్) కి వినతిపత్రం అందజేసినట్లు కర్నే బాబురావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు రైల్వే స్టేషన్ రోడ్ లో వీధిలైట్ వెలగకపోవడంతో రైలు ప్రయాణికులతో పాటు ఇదే రోడ్ లో రాత్రి వేళలో ప్రయాణించే సింగరేణి పునరావాస న్యూ పద్మ గూడెం, మరియు రాయన్న పేట గిరిజనులో రాత్రి వేళలో ఇబ్బంది పడుతున్నారన్నారు వీధిలైట్లు ఏర్పాటుతోపాటు ఆగతాయిలు వాటిని పగలగొట్టకుండా తగు రక్షణ కవచం ఏర్పాటు చేయాలని కోరారు, అదేవిధంగా నిత్యం ప్రజల ప్రయాణ రద్దీగా ఉండే పాతకాటా నుంచి రాజుపేట రోడ్డు వరకు వీధి లైట్లు పునరుద్ధరించాలని కూడా సింగరేణి యాజమాన్యాన్ని ఆయన కోరారు ఆర్. శ్రీనివాస్ సానుకూలంగా స్పందించిన పట్ల సంతోషం చేశారు.

## సోమయ్య చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకుల నివాళి



**తరంగలు ప్రతినిధి /రాయపర్తి :**

రాయపర్తి మండలం గట్టికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షులు చెవ్వ కాశినాథం బావ నర్సిహుముల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల బి ఆర్ ఎస్ నాయకులు సోమయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులార్పించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, తాజా మాజీ సర్పంచ్ చిన్నల యాకనారాయన,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నల శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ..



**తరంగాలు ప్రతినిధి/చిల్పూర్:**

చిల్పూర్ మండలం,శ్రీపతిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ తల్లి పూల బోయిన యాదమ్మ మరణించగా శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి యాదమ్మ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన గుర్రపు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కొండాపూర్ గ్రామానికి చెందిన మోతే వెంకటమ్మ మరణించగా వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన నాగపురి భాగ్యమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకొని భాగ్యమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్దాలి.



**తరంగాలు, నూగూరు వెంకటాపురం :-**

మండలంలోని బెస్తగూడెం, మరికాల గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్దాలని జిల్లా ప్రభుత్వ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు నేతకాని సామాజిక కార్యకర్త జాడి ఈశ్వర్ నేతకాని ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలోని మారుమూల ప్రాంతాల పంచాయితీలైన బెస్తగూడెం, మరికాల పంచాయితీల గ్రామాలన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, సరిగా వీధి రోడ్లు లేవని, ప్రతి వీధికి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ప్రతి విధిలో మంచి నీటి కొరత ఉందని, మంచి నీటి కొరత వల్ల పంచాయితీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, మిషన్ భగీరథ మంచినీటి పథకం వల్ల ప్రయోజనం లేదని, ఆ నీళ్ళు 20 లీటర్ల కన్నా ఎక్కువ గా రావడం లేదని, ఒక నలుగురు ఉన్న కుటుంబానికి నిత్య అవసరాల నిమిత్తం రోజుకు 300 ల నుండి 350 లీటర్ల నీటి అవసరం ఉంటుందని, వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి విధిలో మంచినీటి కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ పంచాయతీల పరిధిలో అందరూ ఎస్సీ, ఎస్టి, బీసీ వర్గాలకు చెందిన పేద వర్గాల ప్రజలే ఉన్నారని, ప్రజలు ఉండడానికి సరైన ఇండ్లు లేవని, ఈసారి విడుదలయ్యే మొదటి విడత డబులు బెడ్ రూం ఇళ్ల పథకం లో ఈ రెండు పంచాయతీలకు కలిపి 600 ల ఇండ్లు కేటాయించాలని, ఈ పంచాయతీల అభివృద్ధికి , మోడల్ పంచాయతీలుగా తీర్చి దిద్దడానికి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# పాపన్న గౌడ్ 374వ జయంతి వారోత్సవాలు జయప్రదం చేయండి

-మోకుదెబ్బ రమేష్ గౌడ్ పిలుపు



**తరంగాలు ప్రతినిధి /నర్సంపేట :**

ఈ నెల 18 నుండి 25 వరకు జరిగే తెలంగాణ తొలి దళిత బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలు జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ పొలిట్బ్యూరో సమావేశం గోప గాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన శనివారం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18 నుండి 25 వరకు ప్రతి మండల కేంద్రాలలో పాపన్న విగ్రహాల వద్ద, లేని చోట పాపన్న చిత్ర పటాల వద్ద ఎస్సి, ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలను కలుపుకొని జయంతి కార్యక్రమం నిర్వహించాలాన్నారు. సామాజిక న్యాయం జరగాలంటే రాజ్యాధికారం ఒక్కటే శరణ్యమని 356 సంవత్సరాల క్రితమే చాటి చెప్పిన యోధుడు పాపన్న అని పేర్కొన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లా కు పాపన్న జిల్లా గా నామకరణం చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు అమరవేణి నర్సాగౌడ్, రాగుల సిద్ది రాములు గౌడ్, ఏవి బాలేషం గౌడ్, బాలాగాని సురేష్ గౌడ్, కొండాపురం బాలరాజ్ గౌడ్. ముత్యం నర్సింహులు గౌడ్, కొండ గోని రవి గౌడ్,పశ్చిమడ్ల స్వామి గౌడ్, మంద రామారావు గౌడ్, గోడిశాల సాధానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**తరంగాలు/ వరంగల్ క్రైమ్ :**
గంజాయి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇంతజార్గంజ్ సిఐ మత్స్య శివకుమార్,ఎస్సై వెంకన్న తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.హనుమకొండ కు చెందిన గాదె శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. దింతో గంజాయి విక్రయించాలని నిశ్చయించుకొని ఒరిస్సా సీలేరులోకి దగ్గర తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేవాడు.అదే క్రమంలో శనివారం వరంగల్ బస్టాండ్ దగ్గర అమ్మడానికి తీసుకుని వచ్చి పోలీసు వారిని చూసి పారిపోతుండగా గమనించిన పోలీసులు అతన్ని పట్టుకుని తన వద్ద ఉన్న 33వేల 250 రూపాయల విలువ గల 1350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇంతజార్గంజ్ ఎస్సై వెంకన్న రిమాండ్ తరలించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మత్స్య శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి రవాణా చేసిన, అమ్మిన, గంజాయి సేవించిన కూడా చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

# తొర్రూరు లో దొంగల బీభత్సం

**మెయిన్ రోడ్డు షాపులె టార్గెట్...**
**-ఒకేసారి రెండు షాపులో దొంగతనం**
**-ఒక్క షాప్ లో సిగరెట్లు చోరీ...మరొక్క షాపులో బట్టలు చోరీ..**
**-తొర్రూరు డిఎస్పి సురేష్ బాబు...**
**ఎస్ఐ రాంజీ నాయక్**

**తరంగాలు న్యూస్ తొర్రూర్...**
మెయిన్ రోడ్డులో ఒకేసారి రెండు షాపుల్లో దొంగలు పడ్డ సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భవాని జనరల్ స్టోర్ మరియు పద్మావతి క్లాత్ స్టోర్ రెండు షాపులలో ఒక్కసారిగా ఇద్దరు దొంగలు ముసుగులు వేసుకొని చోరికి పాల్పడ్డారు. శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి పొడవాటి గుణపం లాంటి కట్టర్ తో షాప్ తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న తొర్రూరు డిఎస్పీ సురేష్ బాబు,ఎస్సై రాంజీ నాయక్, రెండు షాపులను సందర్శించిన వెంటనే క్లూస్ టీమ్ ను పంపించి వివరాలు సేకరిస్తున్నారు.ఇంకా పూర్తి



వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.

**సిగరెట్ డబ్బాలు దొంగతనం చేశారు సెల్ సింగ్ భవాని జనరల్ స్టోర్ యజమాని**

శుక్రవారం రాత్రి 9 గంటలకు భవాని జనరల్ స్టోర్ షాప్ కు తాళాలు వేసి వెళ్లిపోయాము. శనివారం రోజున షాపు తెరవడానికి వచ్చి చూడగానే శేటర్ యొక్క తాళాలు పగలగొట్టి ఉన్నాయి.దీంతో షాప్ లో ఏమైనా పోయాయని చూసుకున్నాము. కానీ అంత విలువైన వస్తువులు ఏమి పోలేదు కానీ సిగరెట్ డబ్బాలు మాత్రం అధికంగా చోరీకి పాల్పడ్డారు.అదేవిధంగా గల్ళలోని ?10 కాయిన్స్ కూడా తీసుకువెళ్లారు,వాటితో పాటు సీసీ కెమెరా డివిఆర్ బాక్స్ కూడా దొంగలించారని తెలిపారు.

సెల్ సింగ్ భవాని జనరల్ స్టోర్ యజమాని



**పద్మావతి బట్టల షాపులో చోరీ**
**కందకట్ల గోపి,పద్మావతి క్లాత్ స్టోర్ యజమాని**

పద్మావతి బట్టల షాపులో అధికంగా బట్టలు దొంగలించారని షాపు యజమాని వాపొయ్యారు.శనివారం ఉదయం షాప్ ఓపెన్ చేస్తామని చూడగానే షాప్ తాళాలు పగలగొట్టి షాపులో నుండి బట్టలు సంచులు దొంగలించారు. వెంటనే సీసీ కెమెరాలు చూడగా శనివారం తెల్లవారుజామున 3 గంటలకు ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకొని దొంగతనానికి పాల్పడ్డారు.షాపులో నుండి సుమారుగా 60 వేల నుండి 70 వేయిల వరకు బట్టలు దొంగళించారు.వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందవేశము.

# భూ సమస్యలు ఈ భూమాత తోనైనా విముక్తి జరగాలి

**-ధరణి ల కారాదు**
**-కొత్త ఆర్ఓఅర్ చట్టం.**
**-ముసాయిదా లో కొన్ని మార్పులు చేర్పులు అవసరం**
**హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ**




**తరంగాలు /ఖమ్మం ప్రతినిధి /**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూముల క్రమబద్దీకరణ , సమస్యల సాధనకు ధరణి పోర్టల్ ప్రవేశ పెట్టగా అది అస్తవ్యస్తంగా తయారైందని , దీని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అర్ ఓ అర్ చట్టం ముసాయిదా 2024 ( భూమాత ) ను తీసుకొచ్చిందని , దీనిపై సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని హై కోర్ట్ అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. శనివారం హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆయన మాట్లాడారు . మొత్తం 16 రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలన చేసి ఈ ముసాయిదా చట్టాన్ని రూపొందించడం జరిగిందని , దీనిపై తమ ప్రభుత్వం చేపట్టటం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రస్తుత కొత్త ముసాయిదా చట్టంలో సుమారు నాలుగు నుంచి ఐదు మార్పులు చేర్పుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా కాస్తు దారుడు పేరు గల కాలం ను కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా దరఖాస్తుదారులకు ఆన్లైన్ తోపాటు ఆఫ్ లైన్ విధానానికి కూడా అవకాశం కల్పించాలన్నారు. అలాగే అప్పిలు అధికారి గా జిల్లా స్థాయి లో ఏర్పాటు చేసి , రిటైర్డ్ న్యాయమూర్తి , సభ్యులుగా రెవిన్యూ ఉద్యోగులను , రాష్ట్రస్థాయిలి ట్రిబ్యునల్ లో రిటైర్డ్ జడ్జి కు అధికారిక నిర్మించాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి విధించిన మూడు నెలల సమయంతో పాటు నాలుగు వాయిదాలు పెట్టడంతో పాటు ఆ పరిష్కారానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయ వాది షేక్. నజిమా అద్యక్షతన జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు శీలం పాపారావు , కేవీ. కృష్ణారావు , న్యాయ వాదులు లివంజాకు లక్ష్మీనారాయణ , లతీఫ్ , పాటిబండ్ల సంజయ్, కె.మన్మధ రావు , ఉదయ భాస్కర్, ఎన్.వేంకటేశ్వర్లు, వీరన్న నాయక్, వివిధ సంఘాల నాయకులు బాణోతు బద్రు నాయక్ , షేక్ అబ్దుల్ రెహమాన్ , పుల్లూరి నాగయ్య , భుఖ్య ఉపేంద్ర బాయి , గరిడేపల్లి సత్యనారాయణ , దేవుళ్ళ నాగేశ్వరావు, రవీంద్ర నాయక్ , బో డా వీరన్న, స్పందన, జ్యోతి, పార్వతి, శ్రీను , భుక్యా కృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## గురుకుల పాఠశాలలు, కాలేజి లలో కరువైన అధికారుల పర్యవేక్షణ.

**-గురుకుల పాఠశాలలా,ఆర్ సి ఓ, ప్రిన్సిపల్, లు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.**
**-తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం.**



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం లోని బీసీ బాలుర గురుకులం లో ప్రిన్సిపాల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ కారణంగా ఒక విద్యార్థి ముక్కు ఎముకలు విరిగి ఆసుపత్రిలో ఉండడం జరిగింది. ఆ విద్యార్థి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు .కాబట్టి దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి విద్యార్థి యొక్క హాస్పిటల్ చికిత్స నిమిత్తం అయ్యే ఖర్చులను ప్రభుత్వం, బిసి గురుకులం ప్రిన్సిపాల్, ఆర్ సి ఓ, బాధ్యత వహించి విద్యార్థి చికిత్స ను చేయించవలసిందిగా తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం కోరినారు. దీనిపై రీజనల్ కోఆర్డినేటర్ వెంటనే స్పందించి విద్యార్థి హాస్పిటల్ చికిత్సను వారు పర్యవేక్షించి విద్యార్థికి న్యాయం చేయాలని తమ విద్యార్థి సంఘం నుండి వారు కోరినారు. విద్యార్థి సాయికిరణ్ ఖమ్మం జిల్లా వాసి పేద కుటుంబం తల్లిదండ్రులు కూడా పేదరిక స్థితిలో ఉన్నారు కాబట్టి బీసీ గురుకులాల ఆర్ సి ఓ ప్రిన్సిపల్ చికిత్స ను చేయించవలసిందిగా కోరుచున్నాము.

## మృతుల పార్థివ దేహాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి



**తరంగాలు ప్రతినిధి/ పర్వతగిరి**



పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామానికి చెందిన ఒగ్గుల చిలకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిలకమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం చింత నెక్కొండ గ్రామానికి చెందిన కూడికాల సరోజన అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తో అధిక లాభం

**తరంగాలు న్యూస్ -మహబూబాబాద్**
ఆయిల్ - ఆదాయం - సూర్య చంద్రులు, భూమి, ఆకాశం ఉన్నంతవరకు నిత్యం వంటకాల లో నూనె అవసరం- అది పప్పైనా, చికెన్ అయినా, చట్నీ అయినా - నూటికి 80 శాతం మనం నిత్యం తినే బయట అన్ని ఆహార పదార్థాలు, బేకరీ ఐటమ్స్, స్వీట్స్, మొదలైనవన్నీ అన్ని కూడా పామాయిల్ తో వంట చేసేనవే: మహబుబాబాద్ జిల్లా లో ఆయిల్ పామ్ సాగు విస్తృతం సాగు లో ఉన్నది. జిల్లాలో అనువైన నేలలు , వాతావరణ పరిస్థితులు ఆయిల్ పామ్ సాగు కు అనుకూలంగా ఉన్నవి. ప్రతి ఏటా ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు పైగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి పామాయిల్ నూనె దిగుమతి చేసుకుంటుంది. మన దగ్గర పండే వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, ఆవాలు, కుసుమలు తదితర నూనె గింజల పంటల నుండి నూనె రూపంలో 300 (మూడు వందలు) కేజీలు మాత్రమే ఒక ఎకరానికి దిగుబడి వస్తుంది. ఆయిల్ పామ్ తోట తో ఒక ఎకరానికి 2000 (రెండు వేలు )కేజీల నూనె దిగుబడి వస్తుంది. మన జనాభా ప్రకారం మన రోజువారీ అవసరాల కోసం ఒక సగటు మనిషి సంవత్సరానికి 10 (పది)కేజీలు నూనె పైగా వినియోగిస్తున్నారు. మనం స్వయం సమృద్ధి సాధించుటకు అందరికీ అందుబాటులో అత్యధిక పోషక విలువలు ఉన్న





సురక్షితమైన పామాయిల్ అందుబాటులో ఉంచుటకు మరియు విదేశీ మారకద్రవ్య ఖర్చు తగ్గించుటకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు ను "ఎకరానికి 50 వేల రూపాయలు పైగా మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం, అంతర పంటల సాగు లకు కలిపి నాలుగు సంవత్సరాలకు రాయితీ కల్పించి ప్రోత్సహిస్తుంది.ఆయిల్ పామ్ టన్ను గెలల ధర 13, 820/- రూపాయలు ఉన్నది. ఇప్పటివరకు గత నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు 10,000 (పది వేలు) రూపాయలకు పడిపోలేదు. ప్రభుత్వం 15,000 (పదిహేను) రూపాయలు పైగా ఒకటన్ను కి ధర ఇవ్వడానికి సన్నద్ధంగా ఉన్నది. 2022 సంవత్సరంలో ఉక్రెయిన్ -రష్యా యుద్ధం వలన ప్రొద్దుతిరుగుడు నూనె దిగుమతి కాలేదు. కనుక ఆ సమయంలో ముడి పామాయిల్ ధర పెరగడం వలన ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర 20000(ఇరవై) రూపాయలు పైగా కొన్ని నెలలు మాత్రమే ఆ సమయంలో ఉన్నది. కనుక రైతాంగం బై బ్యాక్, మార్కెటింగ్, ప్రాసెసింగ్, రవాణా మరియు ఆయిల్ పామ్ చట్టం తదితర వసతులు ఉన్న ఆయిల్ పామ్ పంట సాగు చేసి, పంట మార్పిడి ద్వారా సమస్త రైతులందరూ ఒక ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం ఉన్నదని ఆర్థికంగా ఎదగాలని కోరుతున్నాం. అభిమన్యుడు జిల్లా వ్యవసాయ అధికారి మహబూబాబాద్ జిల్లా జినుగు. మరియన్న జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి మహబూబాద్ జిల్లా గార్లు ఒక ప్రకటన లో మహబూబాద్ జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి





-పసిపాప ప్రాణాన్ని కాపాడలేకపోవడం బాధాకరం
-ఎంజీఎం లో మౌళిక వసతులు పునరుద్దరణ జరుగకపోతే భారీ నిరసనలు, ధర్నాలు చెప్పడతాం
-ఎంజీఎం అభివృద్ధి పై వెంటనే రాష్ట్ర ముఖ్య మంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, మున్సిపల్ శాఖ, మున్సిపల్ మంత్రి,జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలి
-మల్టి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి లో వెంటనే ఆపరేషన్ సేవలు కొనసాగించాలి
-నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి లో మూడు రోజుల పసిపాప ని కుక్కలు పీక్కుతిని శుక్రవారం మృతి చెందడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అన్నారు. ఆధ్వర్యంలో నిరసన శనివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రధాన గేట్ ముందు మాజీ ఎమ్మెల్యే నన్నపేట నరేందర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతు శుక్రవారం జరిగిన పసిపాప ఘటన చాలా బాధాకరం,ఎంజీఎం లో మౌళిక సదుపాయల పై శ్రద్ధ పెట్టకుండా ఉండడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు.అంతే కాకుండా ఈ సంఘటన ఎంజీఎం లోనే జరిగినా కూడా ఇది ఎంజీఎం ఆసుపత్రి లో జరుగలేదు అని దాటా వేస్తున్న సూపరింటెండెంట్ ని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మల్టి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి లో కూడా వెంటనే సౌకర్యాలు కలిపించి సేవలు ప్రారంభించాలన్నారు. సి సి కెమెరాలు నిరూపయోగంగా వున్నాయని వెంటనే మరమ్మత్తులు చేసి కొనసాగించాలన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఇది పేద ప్రజలు వుండే ప్రాంతం అలాంటి ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఆసుపత్రి లో డాక్టర్స్ విధులకు హాజరై బయోమెట్రిక్ పెట్టి వెలితే ఈ ఆసుపత్రి లో సేవలు జరుగకుండా ఉంటే పట్టించుకునే నాథుడే లేడు,కుక్కలు ఇంత విచక్షణ రహితంగా వస్తున్నాయి అంటే మున్సిపల్ అధికారులు, మున్సిపల్ శాఖ ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ ఈ ఎంజిఎం ఆసుపత్రి సరిపోదు అని ముందస్తుగా 24 అంతస్థుల ఆసుపత్రి అత్యంత ఆధునిక సదుపాయలతో పూజ చేసి పనులు ప్రారంభించిన దాని నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసిన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.ఈ ఎంజిఎం ఆసుపత్రిలో సిబ్బందిని మరియు మౌలిక సదుపాయలు కలిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని,లేని పక్షంలో ఇలాంటి నిరసన, ధర్నాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని నరేందర్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయిర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

-ఎమ్మెల్యే రాందాస్ నాయక్,డిసిసి అధ్యక్షులు దుర్గ ప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఆగష్టు 15న సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభ స్థలం ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు.. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మాణంలో ఉన్న సీతారాం ప్రాజెక్టు మూడు పంపు హౌస్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని, అనంతరం వైరా సభలో మూడో విడవ రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేస్తారని స్పష్టం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,రుణమాఫీ సంబరాలు జరుగుతాయి అని అన్నారు,ఆగస్టు 15 రైతు దినోత్సవం జరుపుకోబోతున్నామని తెలిపారు,సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,రాష్ట్ర విత్తనాభి వృద్ధి శాఖ చైర్మన్ అన్వేష్ రెడ్డి,నూతి సత్యనారాయణ,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు,బోర్రా రాజశేఖర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,హరినాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఫేక్ ఫుడ్ ఇన్ స్పెక్టర్ల హల్చెల్,అరెస్ట్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మంలో ఒక హొటల్ లో ఫేక్ ఫుడ్ ఇన్స్పెక్టర్లు హల్ చల్ చేశారు.ఆహార తనిఖీ అధికారులమంటూ ఖమ్మం నగరంలోని కింగ్ దర్బార్ హొటల్ లో ఆకస్మిక తనిఖీచేశారు.కుళ్లిపోయిన మాంసం, కాలం చెల్లిన నిత్యావసర సరుకులు వినియోగిస్తున్నారంటూ హొటల్ యజమానిపై మండిపడ్డారు.ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు.బెంబేలిత్తిన హొటల్ యజమానులు బెంబేలెత్తారు.మీహొటల్ నిర్వహణలో లోపాలు ఉన్నాయని హైదరాబాద్ నుంచి తమను ఆకస్మిక విచారణ చేయమని చెప్పిన కేటుగాళ్లు నమ్మబలికారు.విచారణ నివేదిక అనుకూలంగా ఇవ్వాలంటే రెండులక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ సీసీ, జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు తలా యాభైవేలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనుమానం వచ్చిన హొటల్ యజమాని స్థానిక ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించారు.తమ శాఖ నుంచి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు ఏమీ లేవని జిల్లా స్థాయి ఆహార తనిఖీ అధికారి కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.కేటుగాళ్లను గుర్తించి పోలీసులకు హొటల్ యజమాని పిర్యాదు చేశారు.అందిన సమాచారంతో పోలిసులు రంగంలోకి దిగి నలుగురు కేటుగాళ్లను అరెస్ట్ చేశారు.అరెస్టయిన నిందితులు గతంలోనూ ఇలాంటి దాడులకు పాల్పడి ఉంటారని భావిస్తున్న పోలీసులుపట్టుబడిన నిందితులు భద్రాద్రికొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన గుగులోత్ మోహన్ రావ్, బానోత్ రామస్వామి, సపావత్ యువరాజ్, అజ్మీరా యువరాజ్ సింగ్ గా గుర్తించి అరెస్ట్ చేశారు.


## 600 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

-జాఫర్‌గడ్ పోలీస్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు




**తరంగాలు/వరంగల్/క్రైమ్:**
పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ మరియు జాఫర్‌గడ్ పోలీసులు సంయుక్తంగా కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఒక్కరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 15 లక్షల 60 వేల విలువ గల 600 క్వింటాల పిడిఎస్ బియ్యంన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అధేశాలతో, టాస్క్‌ఫోర్స్, ఏసిపి మధుసూదన్ ఆద్వర్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిఘా పెంచారు.దానిలో భాగంగా జాఫర్‌గడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేరు వేరు గ్రామాలలో తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి బాలాజీ రైస్ మిల్లు, వే0కటాపూర్ నిల్వ ఉంచారు. అనే సమాచారంతో జాఫర్‌గడ్ పోలీసుల సహాయంతో సోధా నిర్వహించి బాలాజీ రైస్ మిల్లు ఓనర్ ఆడెపు దయాకర్ తండ్రి సుధాకర్, పద్మశాలి, 45 సంవత్సరాలు, వ్యాపారం (బాలాజీ రైస్ మిల్లు, వే0కటాపూర్), వొంటి మామిడిపల్లి, అయినవోలు చెందిన అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం జాఫర్‌గడ్ పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ ఏ సి పి మధుసూదన్, ఇన్స్‌స్పెక్టర్ ఎస్.రవికుమార్,ఎస్.ఐ , టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, జాఫర్‌గడ్ ఎస్.హెచ్.ఒ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు పరామర్శ..



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:**
రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్రి మంజుల భర్త బుర్రి రాజిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిదంగా సన్నురు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు నర్సిరెడ్డి కుమారుడు కుందూరు సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు కమిటీ అధ్యక్షుడు పారుపల్లి సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి,మండల పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, నాగపూరి అశోక్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, మాజీ సర్పంచ్ నలమాల సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమరుమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/పర్వతగిరి:**
పర్వతగిరి టౌన్ ప్రాంతంలోని బీసీ కాలనీ లో సుమారు 3 లక్షల సీడీఎఫ్ నిధులతో చేపట్టిన 80 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,టౌన్, జిల్లా,మండల గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం,సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలి.

-సంక్షేమ వ్యవస్థతి గృహాలు సమస్యల నిలయముగా మారినాయి.
-తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుల పర్యటన.
-హైదరాబాద్ జిల్లా కాంట్రాక్టర్ ను రద్దు చెయ్యాలి.





**తరంగాలు/హైదరాబాదు**
తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు హైదరాబాదులోని పలు సంక్షేమ వసతి గృహాలు సందర్శిస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్నారు. అదేవిధంగా త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సమస్యలపై మెస్ చార్జీలు, మెనూ ,తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వచ్చే రెండు మాసాల్లో వరంగల్ లో తలపెట్టనున్న విద్యార్థుల సభను ఉద్దేశిస్తూ నిరంతరం విద్యార్థులకు కాలేజీలో వసతి గృహాల్లో వారికి ఉన్న సమస్యల పట్ల రాష్ట్ర నాయకులు విస్తృతంగా జిల్లాలో పర్యటిస్తున్నారు, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూరేళ్ల మహేష్ కుమార్ ,సతీష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం తదితరులు విద్యార్థులను వారి సమస్యల పట్ల వారు ఎలా చదువుకునీ మంచి క్రమశిక్షణతో మెలగాలని మంచి పోషక ఆహారం తినాలని ఎక్సర్సైజులు ,వాటిపై దృష్టి పెట్టి ,ఆరోగ్యంతో చక్కగా చదువుకొని పైకి రావాలని విద్యార్థులను వారు కోరినారు.

# సమస్యల వలయంలో గేట్ గేట్ వాల్

**-అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే ప్రజలు ఆరోగ్యం అనారోగ్యానికి కారణం**
**-గెట్ వాల్ ను మరోవైపు మార్చాలంటున్న ప్రజలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తిరుమలాయపాలెం మండలం వరద నీరు ప్రవహించే కాలువల వద్ద గేటువాల్స్ ఏర్పాటు చేయడంతో మంచినీరు కలిసితంగా మారి గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని స్థానికుల ఆరోపించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో ఇంటింటికి చేరే నల్ల నీరు గేటువాల్స్ ను పాలేరు జలాలు ప్రవహించే నీటి కాలువ వద్ద ఏర్పాటు చేశారు. వాటి చుట్టూ ఏర్పాటుచేసిన మ్యాన్హోల్స్ నిండి ఇంటిలోకి వచ్చే పైపులైనుకు చేరడంతో మంచి నీరు కలుషితంగా మారి గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఇక్కడ గేటు వాళ్ళు ఏర్పాటు చేయవద్దని పలుమార్లు గ్రామస్తుల విన్నవించుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని అన్నారు. దీంతో ఇప్పుడు ప్రవహించే మీరు మంచినీటిలో చేరడంతో పూర్తిగా కచ్చితంగా మారి అనేక చర్మవ్యాధులు రోగాల బారిన పడుతున్నామని ఆరోపించారు. గేటువాల్స్ ను వెంటనే తొలగించి మరిచోట ఏర్పాటు చేయాలని లేదంటే గ్రామం మొత్తం రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

**-బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**తరంగాలు ప్రతినిధి/ ధర్మసాగర్ :** ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. శనివారం ధర్మసాగర్ మండలం,రాంపూర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ఉత్సవాల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. బొడ్రాయి గ్రామాలకు మూలస్తంభాలు నిలుస్తాయని వివరించారు. ప్రతి గ్రామంలో బొడ్రాయి ఊరిమద్యలో ఉంటు గ్రామ ప్రజలకు కంటికిరెప్పల కాపాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన లేని రోడ్ల నిర్మాణంతోనే రాజప్రసాదం లోకి వర్షపు నీరు

**-ఎన్ని ఇబ్బందులు ఉన్న రాజప్రసాదన్ని కాపడుకుంటాం**
**-ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**వనపర్తి తరంగాలు** వనపర్తి జిల్లాకే తల మాణికంగా ఉండే రాజప్రసాదం (రాజా గారి బంగ్లా) పాలిటెక్నిక్ కళాశాలలో ముందస్తు ఆలోచన, అవగాహన లేకుండా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు నేడు రాజప్రసాదానికే ఇబ్బందిగా మారాయని, వాటి నిర్మాణంతో వర్షపు నీరు పూర్తిగా రాజమహల్ లోకి చేరి రాజమహల్ కి ముప్పు వాటిల్లేల ఉందని, గొప్ప చరిత్ర కలిగిన రాజప్రసాద్ ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాపాడుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి రాజభవనాన్ని సందర్శించి పరిశీలించారు. రాజ భవనంలోకి నీరు రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి వనపర్తి వాస్తవ్యుడైన శ్రీనివాస్ రెడ్డి సహకారం తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ పాలకూడా లాగా ఇష్టానుసారంగా పనులు చేయకూడదని, హిస్టారికల్ ప్లేస్ లైన్ ఇలాంటి వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎంఎల్ఏ సూచించారు. త్వరలోనే రాజ ప్రసాదానికి పూర్వపుకల వచ్చేలా తీర్చిదిద్దుతామని అయన అన్నారు. పట్టణ వాసులు, జిల్లా వాస్తవ్యులు, మేధావులు విజ్ఞులు, పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్ లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 35 క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం

**-ముగ్గురు పై కేసు నమోదు**
**-నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు**



**తరంగాలు న్యూస్ -నెల్లికుదురు** నెల్లికుదురుకు చెందిన ఆకుల అజయ్ తుమ్ పిల్ల ఉపేందర్ అను ఇద్దరు వ్యక్తులు నెల్లికుదురులో పరిసర గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి పిడిఎస్ బియ్యం సేకరించి హనుమాన్ నగర్ తండా శివార్ తారా సింగ్ బావి తండా లోని ఓ రైస్ మిల్లు యజమాని దళపతి ఏసు వర్మతో కలిసి మిల్లు వద్దకు 35 క్వింటాల బియ్యం తరలిస్తుండగా ఉపేందర్ ఇంటి వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్సై తెలిపారు

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంత్రికి సన్మానం



**తలకొండపల్లి తరంగాలు** తలకొండపల్లి మండలం లోని పెద్దూర్ గేట్ సమీపంలో దేవుని పడకల్ లో గల లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ముఖ ద్వారాన్ని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు ప్రారంభించేందుకు వచ్చారు. శనివారం రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావుజన్మదినం కావడంతో తలకొండపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంత్రికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సిహెచ్ విష్ణువర్ధన్, అధ్యక్షులు దరువుల శంకర్, ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, పి చంద్రకుమార్, రాజేందర్, కే చంద్రకుమార్, శీను, కాలే శేఖర్, గణేష్, మహేష్, విజయ్, శేఖర్, రాఘవేందర్ బాలరాజ్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి తరంగాలు** గతంలో అధికారుల కార్యాలయాల చుట్టూ ప్రజా ప్రతినిధుల ఇల్ల చుట్టూ కాల్లు అరిగేలా తిరిగిన కనుకరించకపోగా నిర్లక్ష్యంగా మాట్లాడే వ్యవస్థ నుంచి నేడు పేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలను అందజేస్తున్నారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు ఎమ్మెల్యేని స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వా పాలనలు ప్రభుత్వ పథకాలను అందుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందేనని నేడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు ఒక్కరు కూడా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని ఈ క్రమంలోనే మీకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు గాని, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు గాని, దళారులను నమ్మి మోసపోకూడదని వీటి మంజూరి కోసం ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వారికి సూచించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఎంతోమందిని ఎమ్మెల్యేలుగా చూసామని నేడు మాకు ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను తీసుకువచ్చి అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తమలాంటి ఎమ్మెల్యేను ఎప్పటికీ కూడా మర్చిపోమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి

**-కందె హరిప్రసాద్**



**ఆమనగల్లు తరంగాలు** ఆమనగల్లు మున్సిపాలిటీ రూరల్ కార్యకర్తల కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ నర్సింహా గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు రైతుబందు పదివేల నుండి 15 వేలు చేస్తామని, కౌలురైతులకు 12 వేలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని అన్నారు. చదువుకొనే అమ్మాయిలకు స్కూటీ కొనిస్తామని, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, 4 వేల రూపాయల వృద్ధాప్య పింఛన్లు, మహిళలకు 2500 రూపాయల ప్రస్తావన లేదని తెలిపారు. రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాటలకు మోసపోయారని, రేవంత్ రెడ్డి మాటలకు మోసపోయామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోలిస్తే దిగజారిపోయిందని విమర్శించారు. విశ్వాసానికి, విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని, రాబోయే రోజుల్లో బిజెపికే పట్టం కడతామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, రూరల్ అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, మున్సిపాలిటీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, విజయ్ కృష్ణ, చెన్నకేశవులు, కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి, గాజుల మల్లయ్య, శ్రీనివాస్,గోజ్జె ఆనందు, రావిరథోడ్, వరికుప్పల శ్రీను, వడ్డే రాజు, అశోక్ యాదవ్, నాగిళ్ళ లక్ష్మణ్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజినెస్

## దేశంలో అత్యధికంగా సంపాదిస్తున్న సీఈవోలు వీరే..
### జీతాలు చెల్లింపుల్లో ఈ కంపెనీలు అగ్రస్థానం

దేశంలో అత్యధికంగా చెల్లించే పరిశ్రమలలో ఐటీ రంగం ముందుంది. దేశంలోని ఐటీ కంపెనీల అధినేతలు కూడా భారీగానే జీతాలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది కూడా విప్రో, కోఫోర్జ్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ ఐటీ కంపెనీల సీఈవోలు అత్యధిక వేతనం పొందుతున్న ఎగ్జిక్యూటివ్‌లుగా నిలిచారు. ఈ ఏడాది విప్రో మాజీ సీఈవో థియరీ డెలాపోర్టే అత్యధిక వేతనంతో కూడిన సీఈవోగా నిలిచారు. ఆయన తర్వాత కోఫోర్జ్‌కు చెందిన సుధీర్ సింగ్, హెచ్‌సిఎల్ టెక్‌కి చెందిన సి విజయకుమార్ పేర్లు వచ్చాయి.





**థియరీ డెల్‌పోర్ట్‌కు రూ.166 కోట్లు:**
థియరీ డెల్పోర్ట్ ఏప్రిల్‌లో తన పదవికి రాజీనామా చేశారు. అతను 2023-24 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ నుండి సుమారు రూ.166 కోట్లు తీసుకున్నారు. దీని తర్వాత కోఫోర్జ్‌కి చెందిన సుధీర్ సింగ్ రెండో స్థానంలో నిలిచారు. గత ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ అతనికి రూ.105.12 కోట్లు చెల్లించింది. ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం.. సి విజయకుమార్‌కు రూ.84.17 కోట్ల ప్యాకేజీ ఇచ్చారు. దీని తర్వాత పెర్సిస్టెంట్ సిస్టమ్స్‌కు చెందిన సందీప్ కల్రా నాలుగో స్థానంలో నిలిచారు. ఆయనకు రూ.77.1 కోట్లు, ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్ రూ.66 కోట్లు చెల్లించారు.

**టాప్ 10లో ఈ సీఈవోలు కూడా..**
అత్యధికంగా సంపాదిస్తున్న సీఈవోల జాబితాలో ఎంఫాసిస్‌కు చెందిన నితిన్ రాకేష్ 6వ స్థానంలో ఉన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.44.13 కోట్లు చెల్లించారు. దీని తర్వాత దేశంలోనే అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన టీసీఎస్ సీఈవో కె కృతివాసన్ హాజరయ్యారు. కంపెనీ అతనికి రూ.25.2 కోట్లు చెల్లించింది. కృతివాసన్ జూన్ 2023లో కంపెనీ బాధ్యతలు చేపట్టారు. ఇది కాకుండా దేబాషిస్ ఛటర్జీ ఎల్‌టిఐ మైండ్‌ట్రీకి సిఇఒగా ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరానికిగానూ కంపెనీ అతనికి రూ.19.34 కోట్లు చెల్లించింది.

**-ఐటీ రంగంలో 7 నుంచి 9 శాతం వృద్ధి:**
ఈ ఏడాది తన ఉద్యోగులకు 8 నుంచి 11 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వడానికి ఇండియా ఇంక్ సిద్ధమవుతోందని ఏప్రిల్‌లో రాండ్‌స్టాడ్ నివేదిక పేర్కొంది. కానీ ఆర్థిక మందగమనం కారణంగా ఐటీ రంగంలో 7 నుంచి 9 శాతం మాత్రమే పెరుగుదల ఉండొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్ఫోసిస్ సగటున 9 శాతం, విప్రో 9.2 శాతం పెరిగాయి. టీసీఎస్ కూడా 7 నుండి 9 శాతం మధ్య జీతాల పెంపును ఇచ్చింది.

## గూగుల్ క్రోమ్ బ్రౌజర్ వాడుతున్నారా..? కీలక హెచ్చరికలు చేసిన కేంద్ర ప్రభుత్వం.




గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం మరోసారి కీలక హెచ్చరికలు జారీ చేసింది. క్రోమ్ బ్రౌజర్‌లో అనేక బగ్‌లో ఉన్నాయని.. వాటిని హ్యాకర్లు ఉపయోగించుకోవచ్చని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెనీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. గూగుల్ యూజర్లు క్రోమ్ బ్రౌజర్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలని సెర్ట్ ఇన్ సూచించింది. క్రోమ్ వెబ్ బ్రౌజర్‌లో చాలా లోపాలు ఉన్నాయని.. వాటిని వాడుకొని హ్యాకర్లు సిస్టమ్స్‌ను రిమోట్‌లోకి తీసుకొని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొంది.సిస్టమ్‌లో స్టోర్ చేసి పెట్టుకొని కీలకమైన డేటాను కాపీ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. సిస్టమ్‌ను రిమోట్‌గా షట్‌డౌన్ చేయవచ్చని.. గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో సేవ చేసుకున్న అన్ని పాస్‌వర్డ్‌లను సైతం తస్కరించేందుకు ఛాన్స్ ఉందని పేర్కొంది. అంతటితో ఆగకుండా మాల్వేర్‌ను నెట్‌వర్క్‌తో పాటు కంప్యూటర్‌లో చొప్పించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. విండోస్, మ్యాక్ యూజర్లు తప్పనిసరిగా గూగుల్ క్రోమ్ 127.0.6533.88/89కి అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. క్రోమ్ బ్రౌజర్‌ను ఆటోమేటిక్ అప్‌డేట్ మోడ్‌లో ఉంచాలని.. తద్వారా ఎప్పటికప్పుడు లోపాలను నివారించవచ్చని చెప్పింది.

## స్మార్ట్ ఫోన్ పోతే.. యూపీఐ ఐడీల పరిస్థితి ఏంటి.?

ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ వినియోగం భారీగా పెరిగిపోయింది. ప్రతీ ఒక్కరి చేతిలో ఫోన్ కచ్చితంగా ఉండే పరిస్థితి వచ్చింది. మరీ ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిన తర్వాత స్మార్ట్ ఫోన్ లేనిది రోజు గడవని పరిస్థితి వచ్చింది. అయితే ప్రతీ రోజూ వేలల్లో లావాదేవీలు చేసే యాప్స్‌ఉండే ఫోన్ ఎక్కడైనా పడిపోయినా, లేదా ఎవరైనా దొంగలించినా అప్పుడు పరిస్థితి ఏంటి.? ఈ సందేహం ఎప్పుడైనా వచ్చిందా.? ఒకవేళ నిజంగానే మీ ఫోన్ పోయిందనుకోండి. మీ ఫోన్‌లోని యూపీఐ ఐడీలను బ్లాక్ చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం గూగుల్ పే, ఫోన్‌పే వంటి ఎన్నో రకాల యాప్స్ అందుబాటులో ఉన్నాయి. మరి వీటిని బ్లాక్ ఎలా చేయాలి.? మన దగ్గర ఫోన్ ఉంటే ఇట్టే యాప్స్‌ను డీయాక్టివేట్ చేసుకోవచ్చు. కానీ ఫోన్ లేకపోతే పరిస్థితి ఏంటి.? ఇందుకోసం కూడా ఓ




మార్గం ఉంది. యూపీఐ ఐడీని నిమిషాల్లోనే సులభంగా బ్లాక్ చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా కొన్ని టోల్ ఫ్రీ నెంబర్స్ అందుబాటులో ఉన్నాయి. వీటికి కాల్ కాసి కొన్ని వివరాలు తెలిజేయడం ద్వారా మీరు మీ యూపీఐ ఐడీని బ్లాక్ చేసుకోవచ్చు. ఈ మధ్య కాలంలో హ్యాకింగ్ కూడా ఎక్కువవుతోంది. యూపీఐ ఐడీలను హ్యాక్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. అలాంటి వారు కూడా ఈ నెంబర్లకు కాల్ చేసిన యూపీఐ ఐడీని బ్లాక్ చేసుకుకోవచ్చు.

**ఎలా బ్లాక్ చేయాలంటే..**
ఒకవేళ మీరు గూగుల్ పే ఉపయోగిస్తున్నట్లయితే.. మీరు 1800-419-0157 నెంబర్‌కు కాల్ చేయాల్సి ఉంటుంది. అదే విధంగా పేటీఎమ్ ఉపయోగిస్తున్నట్లయితే 01204456456 నెంబర్‌కు కాల్ చేయాలి. ఇవి టోల్ ఫ్రీ నెంబర్స్. ఈ నెంబర్లకు కాల్ చేసిన తర్వాత కస్టమర్ కేర్ ప్రతినిధులతో మాట్లాడాల్సి ఉంటుంది. అయితే ఈ సమయంలో సదరు యూపీఐ ఐడీ మీదేనా కాదా.? అనే విషయాన్ని నిర్ధారించుకోవడానికి అవతలివైపు నుంచి కొన్ని ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పడం ద్వారా మీ యూపీఐ ఐడీని సులభంగా బ్లాక్ చేసుకోవచ్చు.

## ఢిల్లీ ఎయిర్ పోర్టులో భారత హాకీ జట్టుకు ఘన స్వాగతం

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న భారత పురుషుల హాకీ జట్టు శనివారం స్వదేశానికి తిరిగి వచ్చింది. ఢిల్లీ విమానాశ్రయంలో భారత ఆటగాళ్లకు డప్పు వాయిద్యాలతో, పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. వేసి ఉదయం నుంచి భారత ఆటగాళ్ల కోసం విమానాశ్రయం లోపల అభిమానులు భారీ సంఖ్యలు వేచి ఉన్నారు. ఆటగాళ్లు ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు భారత ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ఇదిలా ఉంటే.. పారిస్ ఒలింపిక్స్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత భారత హాకీ జట్టు ఆటగాళ్లు ఢిల్లీ విమానాశ్రయం వెలుపల సంబరాలు చేసుకున్నారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా హాకీ ఇండియా జనరల్ సెక్రటరీ భోళనాథ్ సింగ్ మాట్లాడుతూ.. పారిస్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో జెండా బేరర్‌గా పీఆర్ శ్రీజేష్ ఎంపిక కావడం గురించి మాట్లాడారు. పిఆర్ శ్రీజేష్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో



పతాకధారిగా అర్హుడని తెలిపారు. భారత ప్రభుత్వం, భారత ఒలింపిక్ కమిటీ అతనికి ఈ అవకాశాన్ని కల్పించినందుకు హాకీ ఇండియా తరుపున ధన్యవాదాలు తెలిపారు. వరుసగా రెండు పతకాలు సాధించడం ఒక గొప్ప విజయం అని అన్నారు. తమ లక్ష్యం ఫైనల్ ఆడటం, కానీ అమిత్ రోహిదాస్‌ను సిట్ అవుట్ చేయడంలో రిఫరీ చేసిన పొరపాటు కారణంగా తాము ఓడిపోయామన్నారు. అందుకే తాము కాంస్య పతకంతో ఇక్కడకు వచ్చాము. లేకుంటే పతకం రంగు మారి ఉండేదని పేర్కొన్నారు. టోక్యో ఒలింపిక్స్ 2020లో భారత హాకీ జట్టు పతకాన్ని సాధించిన సంగతి తెలిసిందే.. మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. పారిస్‌లో కూడా భారత్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. కాంస్య పతక పోరులో భారత్ 2-1తో స్పెయిన్‌ను ఓడించింది. అంతకుముందు సెమీస్‌లో జర్మనీ చేతిలో భారత్ 3-2 తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 1980లో మాస్కో ఒలింపిక్స్ తర్వాత హాకీలో భారత్ స్వర్ణం సాధించలేదు. హాకీలో భారత్ ఇప్పటి వరకు ఎనిమిది స్వర్ణాలు, ఒక రజతం, నాలుగు కాంస్య పతకాలతో మొత్తం 13 పతకాలు సాధించింది. భారత పురుషుల హాకీ జట్టు 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించింది. ఇంతకు ముందు 1968, 1972లో పతకాలు సాధించింది.

## నా కోచింగ్ కెరీర్‌లో అదే ఘోర పరాభవం: ద్రవిడ్

టీమిండియా విజయవంతమైన కోచ్‌లలో ఒకడిగా గుర్తింపు పొందాడు మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్. టీ20 ప్రపంచకప్-2021 తర్వాత రవిశాస్త్రి స్థానంలో హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఈ కర్ణాటక లెజెండ్ మార్గదర్శనంలో.. టీమిండియా అన్ని ఫార్మాట్లలో నంబర్ వన్‌గా ఎదిగింది. ద్వైపాక్షిక సిరీస్‌లలో వరుస విజయాలతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అయితే, టీ20 ప్రపంచకప్-2022(సెమీస్), ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్- 2021-23, వన్డే వరల్డ్‌కప్-2023(ఫైనల్) టోర్నీలో మాత్రం టైటిల్ గెలవలేకపోయింది. ఈ క్రమంలో ఒక సందర్భంలో ద్రవిడ్‌ను వెంటనే కోచ్‌గా తొలగించాలనే డిమాండ్లూ వచ్చాయి. అయితే, బీసీసీఐ మాత్రం అతడిపై నమ్మకం ఉంచింది. వరల్డ్‌కప్-2023 తర్వాత అతడి పదవీకాలం ముగిసినా.. టీ20 ప్రపంచకప్-2024



వరకు కోచ్‌గా కొనసాగాలని కోరింది. ఇందుకు అంగీకరించిన ద్రవిడ్‌కు ఘనమైన వీడ్కోలు లభించింది. ప్రపంచకప్-2024లో రోహిత్ శర్మ కెప్టెన్సీలోని భారత జట్టు చాంపియన్‌గా అవతరించింది. తద్వారా దాదాపు పదకొండేళ్ల విరామం తర్వాత మరోసారి భారత్‌కు ఐసీసీ టైటిల్ దక్కింది. అయితే, సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్ ఓడిపోవడం మాత్రం ద్రవిడ్ కెరీర్‌లోని చేదు అనుభవం అని చెప్పవచ్చు. అయితే, రాహుల్ ద్రవిడ్ మాత్రం అన్నింటికంటే సౌతాఫ్రికా గడ్డ మీద ఓటమే.. తన కోచింగ్ కెరీర్‌లో ఎదురైన ఘోర పరాభవం అంటున్నాడు. ప్రొటీస్ జట్టును తమ సొంతదేశంలో ఓడించే అవకాశం చేజారడం ఎన్నటికీ మర్చిపోలేనన్నాడు. చిరస్మరణీయ విజయం సాధించే క్రమంలో జరిగిన పొరపాట్ల వల్ల భారీ మూల్యమే చెల్లించామని పేర్కొన్నాడు. ఈ మేరకు.. "నా క్రికెట్ కోచింగ్ కోరీర్‌లో అన్నింటికంటే ఘోర పరాభవం.. సౌతాఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్ గెలవలేకపోవడం. సెంచూరియన్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో మేము విజయం సాధించాం. అదే జోరులో రెండో టెస్టును ఘనంగా ఆరంభించాం.

# స్పోర్ట్స్

## క్వార్టర్ ఫైనల్‌లో రితికా ఓటమి..





పారిస్ 2024 ఒలింపిక్స్‌లో మహిళల 76 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ ఈవెంట్‌లో శనివారం జరిగిన క్వార్టర్‌ఫైనల్‌లో రీతికా హుడా ఓటమి పాలైంది. 1-1తో కిర్గిస్థాన్‌కు చెందిన టాప్-సీడ్ ఐపెరి మెడెట్ కైజీ చేతిలో ఓడిపోయింది. కైజీ ఫైనల్‌కు చేరితే.. రిపీచేజ్ రౌండ్‌లో రీతికా కాంస్య పతకాన్ని సాధించే అవకాశం ఉంది. అంతకుముందు రీతికా 12-2 టెక్నికల్ ఆధిక్యతతో హంగరీకి చెందిన బెర్నాడెట్ నాగిపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ చేరింది. ఈ క్రమంలో.. ఓటమి పాలవ్వడంతో కాంస్య పతకం పైనే ఆశలు ఉన్నాయి.క్వార్టర్ ఫైనల్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన ఐపెరి మెటెట్‌తో మొదట డ్రా అయింది. ఆ తర్వాత రితికా చివరి పాయింట్‌ను కోల్పోయింది. ప్రారంభంలో ఒక పాయింట్ ఆధిక్యాన్ని పొందగలిగిన రితికా.. రెండో భాగంలో గట్టిపోటీ ఇచ్చింది. మ్యాచ్‌కి చివరి పాయింట్‌గా రుజువైన 'పాసివిటీ (ఓవర్ డిఫెన్సివ్ యాటిట్యూడ్)' కారణంగా రితికా పాయింట్ కోల్పోయింది. 21 ఏళ్ల రితికా మొదటిసారి ఒలింపిక్స్?లో ఆడుతుంది. ఈ వెయిట్ కేటగిరీలో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన భారత దేశానికి చెందిన తొలి రెజ్లర్‌గా రితిక రికార్డులకెక్కింది. కాగా.. ఈ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ నిబంధనలు భారత్ స్వర్ణ పతక ఆశలకు పెద్ద దెబ్బ తీశాయి. రితికా కంటే ముందు వినేష్ ఫోగట్ కూడా పతకం సాధించలేకపోయింది. ఆమె బరువు కేవలం 100 గ్రాములు ఎక్కువ ఉన్న కారణం వల్ల ఫైనల్ ఆడలేకపోయింది. నిబంధనల ఆధారంగా ఆమెను అనర్హులుగా ప్రకటించారు. రితికా రోహ్‌తక్‌లోని ఖడ్కడ గ్రామంలో భారతీయ నావికాదళానికి చెందిన అధికారి. ఆమె ఇండియన్ నేవీలో అధికారి, చీఫ్ పీటీ ఆఫీసర్‌గా పనిచేసింది. 2022లో జరిగిన ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో 72 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆ తరువాత.. టిరానాలో 2023లో జరిగిన అండర్-23 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. 2024లోనే ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 72 కేజీల విభాగంలో రితికా కాంస్య పతకం

# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య



దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మీ' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–టటై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.




# నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్ లుక్ విడుదల

మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెశిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# అభిమానులకు థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు

తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఈసందర్భంగా ఆయా థియేటర్ల వద్ద సినీప్రియుల సందడి కనిపించింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు.



# ఎన్టీఆర్ తో రొమాంటిక్ సాంగ్ పై జాన్వీ కామెంట్స్..



బాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతున్న జాన్వీ కపూర్ ఇప్పుడు సౌత్ లోకి ఎంట్రీ ఇస్తుంది. ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. మాస్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవల కొద్ది రోజుల క్రితం విడుదలైన దేవర రెండో సాంగ్ యూట్యూబ్ లో సంచలనం సృష్టిస్తోంది. ఇందులో జాన్వీ కపూర్ అందాలకు, తారక్ స్టైలీష్ లుక్స్ కు అడియన్స్ ఫిదా అవుతున్నారు. చాలా కాలం తర్వాత తారక్ స్టైలీష్ లుక్స్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ఎన్టీఆర్, జాన్వీ జోడి బాగుందంటూ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ పాటపై జాన్వీ కపూర్ స్పందించింది. చుట్టమల్లే పాటకు వస్తున్న రెస్పాన్స్ చూసి ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ చుట్టమల్లే సాంగ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. చుట్టమల్లే పాటకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని తెలిపింది జాన్వీ కపూర్. ఈ పాట విషయంలో తనపై ఎలాంటి నెగిటివ్ రోల్స్ రాలేదని.. ఆ విషయంలో మాత్రం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. తన డాన్స్ తోపాటు ఎన్టీఆర్ తో తన కెమిస్ట్రీ అందరికీ నచ్చిందని.. ఈ పాటకు సోషల్ మీడియాలో అభిమానులు చేస్తున్న రీల్స్ ను ఆమె రోజు తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేస్తూ వారిని అభినందిస్తుంది. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో చుట్టమల్లే సాంగ్ ట్రెండ్ క్రియేట్ చేస్తుంది. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 27న రిలీజ్ కానుంది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా విడుదలకు సంబంధించిన వివరాలు మరిన్ని రోజుల్లో రానున్నాయి. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా విడుదలైన చుట్టమల్లే పాట ఇప్పటివరకు 50 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్ ట్రెండింగ్ లో టాప్ లో దూసుకుపోతుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com